# ప్రయోగం

సడసేవ మురళీధర్

మా నాన్న ప్లీడరుగా కొంచెం పేరు సంపాదించాడు. వాళ్ల నాన్న కూడా ప్లీడరే. వాళ్ల నాన్న అంటే మా నాన్నకు తాత. పెద్ద ప్లీడరుట. చాలా డబ్బు సంపాదించాడట. మా నాన్న ఎప్పుడూ చెబుతుంటాడు. కాని మా నాన్న ప్లీడరుగా ఏమీ సంపాదించలేకపోతున్నాడు.

వాళ్ల తాత గురించి ఎప్పుడూ అంటే నా చిన్నతనం నుంచి గొప్పలు చెబుతూనే వున్నాడు మా నాన్న. అలా చెప్పి చెప్పి బలవంతంగా నాతో 'లా' చదివించాడు. సంపాదన సరిగా ఉండదని తెలిసినా మా నాన్న ఎందుకు నన్ను ఇందులో ఇరికించాలని చూస్తున్నాడో తెలీదు. నాకు అక్కడే ఆ ఊళ్లోనే జీవితాంతం ఉండాలంటే కష్టంగా ఉందని చెప్పినా వినలేదు.

బహుశా నేనొక్కడినే సంతానం కాబట్టి వారిని చూసుకుంటూ ఉండాలని నాన్న ఆలోచనా? ఏమో?

మా నాన్నకు తాత కట్టించిన ఎనిమిది గదుల డాబా మీద రెండు గదుల రేకుల షెడ్ వేసి, ఎవరో ట్యూషన్స్ చెప్పేవారికి అద్దెకిచ్చారు. మా అమ్మ పొలం నుంచి ధాన్యం, కొంత డబ్బు వస్తుంది.

ఒకవేళ నేను కూడా అలాగే జీవితం గడపాలని నాన్న ఆలోచన కావచ్చు. మా ఇంటి ముందు గది ఆఫీసు గది. చెక్క టేబుల్ వెనుక గోడకు ఆనుకుని చెక్క కుర్చీ. మా నాన్న చెమటను పీల్చుకుని ఆ కుర్చీ, తల జిడ్డుని పీల్చుకుని ఆ గోడ



నల్లగా మారిపోయాయి. అక్కడ కూర్చోవాలంటే నాకు ఆముగం తాగినట్లుంటుంది. కాని ఆ కుర్చీలో నేను తప్ప మరొకరు కూర్చోవటం నాన్నకు ఇష్టం లేదు.

నేను 'లా' పూర్తి చేయగానే నాన్న నన్ను అందులో బలవంతంగా కూర్చోబెట్టాడు. ఆ కుర్చీలో కూర్చోగానే నాకు వళ్లు దురద పెట్టినట్లనిపించింది.

''దురద పెట్టినట్లుందా? ఫరవాలేదు లేవోయ్ మొదట్లో అలాగే ఉంటుంది'' అని నాన్న నవ్వుతుంటే నాకు నచ్చలేదు.

వెంటనే లేచాను.

కాని, నాన్న నన్ను మళ్లీ ఆ కుర్చీలో కూల దోసి టేబుల్ ఇటుపక్కనున్న ఇనుప కుర్చీలో క్లయింట్‌లాగ కూర్చుని నన్ను మెరుస్తున్న కళ్లతో చూడసాగాడు.

''చదువు ఎలాగూ అయిపోయింది. కొద్దిగా ప్రాక్టికల్స్ అంటే ప్రాక్టీస్ నేర్చుకుంటే అచ్చమైన ప్లీడరువి నువ్వే'' అన్నాడు.

అదే సమయంలో ఆ గదిలోకి అరవై సంవత్సరాల వయసున్న రామిరెడ్డి వచ్చాడు. అతను నాన్న క్లయింట్. ఏవో కొన్ని దావాలు ఉన్నాయి గాని డబ్బు సరిగా ఇవ్వడు. నాన్న వెయ్యిరూపాయలు తెమ్మంటే ఖర్చులు వివరాలు అడిగి ముష్టిలాగ ప్లీడరు ఫీజు కలిపి ఆరువందలు మాత్రమే ఇస్తాడు.

రామిరెడ్డి తన పెద్దపొట్ట కదిలేలా నవ్వుతూ నాన్న పక్కన కుర్చీలో కూర్చున్నాడు.

రామిరెడ్డి నన్ను తినేసేలా చూస్తున్నాడు. అతని కళ్లల్లో తక్కువ ఖర్చుతో పనిచేయించుకునే పినాసితనాన్ని నేను గమనించాను. అసహ్యం వేసి తలప్రక్కకి తిప్పుకున్నాను.

''మీ వాడు ప్లీడరు ప్రాక్టీషు మొదలు పెట్టాడా?'' రామిరెడ్డి నాన్నను అడుగుతున్నాడు.

''ఇంక కొంతకాలం ఆగాలి రామిరెడ్డి! కొన్నాళ్లు నేను చూసుకుని వాడికి అప్పగిస్తాను.''

''నువ్వు ముసలివాడివయిపోయావు. జడ్జిమాట నీకు సరిగా వినబడట్లేదు. కోర్టు దైరి చూడలేకపోతున్నావు. నా కేసులు నువ్వు గెలిపించలేవేమో! మీ వాడికి అప్పగించు.''

''నీకు నిజంగా అన్యాయం జరిగితే నువ్వు చెప్పింది నిజమైతే నీ కేసులు నేను గెలవటం ఖాయం'' అన్నాడు మా నాన్న తీక్షణంగా.

''ఇప్పుడు కోర్టులో సాక్ష్యాలు, జడ్జి రికార్డు చేయకుండా ఇలాంటి జూనియర్ ప్లీడర్ల చేత రాయించి పార్టీల చేత వందో రెండు వందలలో ఇప్పిస్తున్నారు కదా! మీ వాడికి ఆ వర్క్ తగిలిందా రోజుకు వంద గ్యారంటీ'' అన్నాడు రామిరెడ్డి కుర్చీలో వెనక్కు వాలుతూ.

''ఔనౌను... ఆ మాట నిజమే'' అన్నాడు మా నాన్న.

ఏమైనా కానివ్వండి ఆ ఆఫీసు రూమ్ ఆ కుర్చీ నాకు దుస్వప్నంలా అనిపించసాగింది. నేను ఇంతకాలం చదివింది డబ్బులు రాని ఈ కుర్చీలో కూర్చోవటానికా అనిపించింది. తగినంత గాలి, వెలుతురూ లేని ఆ గదిలో వేలాడుతున్న మా నాన్న తాతగారి ఫొటో నన్ను మరింత భయపెడుతోంది.

నా పరిస్థితి గమనించి, ఓదార్చి కొంత వరకైనా నా భయాన్ని, నిరాశను పోగొట్టగలిగింది ఒక చల్లని తల్లి. ఆమె మరెవ్వరో కాదు మా అమ్మ.


''నాయనా! ప్లీడరు వృత్తి అంటే ఏమనుకున్నావు. మన వంశానికి దైవంలాంటిది. మొదట్లో మీ నాన్నగారి తాతగారు ఏదో ఊళ్లో ఉద్యోగం వస్తే సంతోషంగా వెళ్లి చేరారుట. బొటా బొటి జీతం, పై అధికారుల సూటిపోటి మాటలు తప్పలేదు. ఇంటి అద్దె చెల్లించి కుటుంబం రెండు పూటలు తింటే జీతం సరిపోయేది. నాలుగు డబ్బులు వెనకేసుకొనేది లేదు. క్షణం తీరికా లేదు. అందుకే ఇక్కడకొచ్చి 'లా' చదివి ప్లీడరుగా చేరి చివరకు మంచి పేరుతో పాటు ఎంతో డబ్బు ఈ ఇల్లు సంపాదించారు. మంచి జీతం వచ్చే ఉద్యోగం లేనప్పుడు ఉన్న ఊళ్లోనే సొంత వృత్తి చేసుకుంటూ గడపటం పదివేలు, ఏమంటావు!'' అంటూ మా అమ్మ చిన్న కథ చెప్పింది.

ఏది నేర్చుకున్నా, నేర్చుకోకపోయినా అందరూ ఎంతో కొంత 'లా' చదువుకోవాలని 'లా' తెలియదంటే కోర్టులు క్షమించవని మా నాన్న నాకు చిన్నప్పటినుంచి బోధిస్తూనే ఉన్నాడు.

'లా'కి మించిన శాస్త్రం లేదు. ప్రపంచంలోని అన్ని శాస్త్రాలకు 'లా'తో లింకుంది. ప్రకృతి నియమాలకు కూడా 'నేచురల్ లా' అని పేరుంది. మన జాతీయ నాయకులు చాలామంది 'లా' చదివిన వారే. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, అద్వాని... ఇలా అందరూ లాయర్లే.

ఇలాంటి కబుర్లు చెబుతూ నేను ప్లీడరు అవటానికే పుట్టానన్న భావన. నాలో కలిగించటానికి మా నాన్న చాలాకాలం నుంచి ప్రయత్నిస్తున్నాడు. చిన్నతనంలో పిల్లలు తన తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ అనుకరిస్తుంటారు కదా! కాని, మా నాన్న చేస్తున్న ప్లీడరు వృత్తి ఆయనలోని నిరాశ చూసి నాకు ఆ వృత్తి మీద శ్రద్ధ కలగలేదు.

నాన్న ప్రతిరోజూ కాఫీ తాగిన తరువాత ఒక గంట సేపు టి.వి. చూసి, మరో అరగంట న్యూస్



## ఆ ఒక్కటి కూడా ముప్పే

సరదా సరదా సిగరెట్టూ ఇది దొరల్ తాగు బలె సిగరెట్టూ ... అంటూ నూనూగు మీసాల వయసులో రింగులు రింగులుగా పొగ వదలాలన్న ముచ్చటతో మొదలవుతుంది సిగరెట్ తాగడం. తర్వాత ముదివయసులో ఖళ్‌ఖళ్‌మని దగ్గుతూ కూడా కనీసం రోజుకు ఒక్కసారన్నా గుప్పు గుప్పున పొగవదలందే తనివితీరదు చాలామందికి.

సిగరెట్ తాగేవారిలో ఊపిరితిత్తుల కాన్సర్, హృద్రోగం వంటి ఖరీదైన, ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడే అవకాశాలు చాల ఎక్కువన్న సంగతి తెలిసిందే. చైన్‌స్మోకర్లు పొగపీల్చి పీల్చి చివరకు 'ప్రాణాల మీద ఏమాత్రం తీపి వున్నా సిగరెట్ల మీద ప్రీతిని పూర్తిగా వదులుకోవాల్సిందే' నంటూ డాక్టర్లు హెచ్చరించిన తర్వాత లెంపలు వేసుకుని అప్పుడు మెల్లగా ఒకటి, రెండుకి దిగుతారు. ఇంట్లో వాళ్లు కూడా పోనీలే పాపం సిగరెట్లు పూర్తిగా తగ్గించేశారు కదా! అని మురిసిపోతారు. అయితే, రోజుకు ఒక సిగరెట్ తాగడం కూడా తక్కువ చేటేం చేయదంటున్నారు పరిశోధకులు. అస్సలు సిగరెట్ తాగని వారితో పోల్చితే రోజుకు ఒక సిగరెట్ తాగేవారి రక్తంలో విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు, నైట్రిక్ యాసిడ్ నిల్వలు గణనీయంగా తగ్గినట్లు తేలింది. కాబట్టి ధూమపాన ప్రియులు సిగరెట్ తాగడం పూర్తిగా మానివేసినప్పుడే ఖరీదైన జబ్బుల నుండి ఉపశమనం పొందవచ్చు.

పేపర్ చూసి, ఆఫీసుగదిలోకి వెళతాడు. పది గంటలు కొట్టేవరకు ఏవేవో ఫైల్సు చూస్తుంటాడు. అప్పుడప్పుడు డొక్కు టైపు రైటర్ని టక టకలాడిస్తుంటాడు. గుమస్తాలను జూనియర్లను చేర్చుకోలేదు. పని వత్తిడిగా వుంటే భోజనం చేసి వెళ్లటం, మిగతా రోజుల్లో కోర్టునుంచి వచ్చి భోజనం చేసి ఒక గంట నిద్రపోతాడు. రాత్రిపూట ఒక గంటసేపు ఆఫీసులో చదువుకుంటాడు. ఆరునెలలకో ఏడాదికో బాగా ఫీజు ఇచ్చే సౌండ్‌పార్టీ ఒకటి దొరికేది. అలా ఒక పార్టీ బ్యాంక్ నుంచి తెచ్చిన వందరూపాయల నోట్ల కట్టలు సరికొత్తవి ఒకసారి నాలుగు తెచ్చాడు. ఆరోజు ఇంట్లో పండుగ.

నాన్నను ప్లీడరు వృత్తిని వేరు చేసి చూడాలంటే నాకు సాధ్యమవలేదు. ఆయన చేతిలో ఎప్పుడూ 'లా' పుస్తకం కనిపిస్తుంది. ఆయన మాట్లాడితే 'లా' వినిపిస్తుంది. మా నాన్న వల్ల లాభం పొందినవారు తమ ఇంటికి భోజనానికి రమ్మని ఎంత బతిమిలాడినా కోర్టు పని ఉంటే వాయిదా అడగకుండా కేసు చేయటానికి వెళతాడు. అందుకే మా నాన్న అంటే కొంతమంది ప్లీడర్లకు హడల్.

ఒక ఉద్యోగి నెలరోజులు పనిచేసినందుకు షుమారు అయిదువేలు పైగా జీతం పొందుతాడు. పై డబ్బులు కూడా లాగుతాడు. కాని ప్లీడరు నెలరోజులు హార్డ్‌వర్క్ చేసినా కూడా వేయి రూపాయలు రాకపోవచ్చు. ఇది మానాన్నను చూసి తెలుసుకున్న నిజం. అందుకే నాకు ఆ వృత్తిమీద శ్రద్ధ కలుగలేదు.

అందుకేనేమో 'లా' మొదటి సంవత్సరం ఎవిడెన్స్ ఏక్ట్ పేపర్‌లో ఫెయిల్ అయ్యాను.

మొదటి సంవత్సరం రిజల్ట్సు చూసి నాన్న నన్ను దగ్గరకు రమ్మనాడు.

నాకు ఆశ్చర్యమేసింది. ఎందుకంటే 'రా రా' అని నన్ను దగ్గరకు పిలవటం అదే తొలిసారి. ఆయన కళ్లు ఎర్రబారాయి. ముఖం కోపంతో జేవురించింది.

నేను ఇబ్బందిగా నిలబడ్డాను.

''ప్లీడర్ల కుటుంబం మనది. కులవృత్తిలా దీనిని మనం చూసుకుంటున్నామని నీకు ఎన్ని సార్లు చెప్పాను. నీకేమైనా తెలియకపోతే నన్నడగమని చెప్పాను. అయినా ఫష్టియర్ తప్పావు. ఎంత అప్రతిష్ట!''

నేను మాట్లాడలేదు.

''ఏక్టర్ కొడుకు ఏక్టర్ అవుతున్నాడు. మంత్రి కొడుకు మంత్రి అవుతున్నాడు. సిద్ధాంతి కొడుకు సిద్ధాంతి అవుతున్నాడు. కాంట్రాక్టర్ కొడుకూ అంతే. ఇలా జరగటం వల్ల మీతరం వారికి ఎంతో ఖర్చు కాలం ఆదా అవుతుంది. పెద్దవాళ్లను సరిగా అర్థం చేసుకోకపోతే ఎలా?''

నేను నాన్నను అర్థం చేసుకోకపోవటం అనే మాట నిజం కాదు. నాన్న ధోరణి నాకు 'లా' కాలేజీలో చేరేటప్పటికే అర్థం అయింది. మరి, ఈ దేశంలో కులాలు అనేవి వృత్తుల ఆధారంగా ఏర్పడ్డాయి కదా! కాని కులవ్యవస్థ ఉంది. వృత్తుల వ్యవస్థ పోయింది. వ్యవసాయదారుడి కొడుకు ఉద్యోగం కావాలంటున్నాడు. వ్యాపారస్తుడు తన కూతుర్ని ఉద్యోగస్తుడికిస్తానంటున్నాడు. ఈ సంగతులన్నీ నాకు తెలియకపోలేదు.

కాని, నాకు 'లా' అంటే ఎందుకో ఇష్టం లేదు. ఎవరికి వారు తనకు నచ్చిందే నిజమని న్యాయమని వాదిస్తారు. మరి అసలు న్యాయం బయట పడి కోర్టు తీర్పు అమలు కాకపోతే, అమలు చేయించే శక్తి ఈ దేశంలో కోర్టులకు గాని, ప్రభుత్వాలకు గాని లేదు. ఒక వేళ అలా జరిగితే దావా వేసినవారికి మిగిలేది సున్న. ఏవో కొన్ని సర్టిఫికెట్ లాంటి జడ్జిమెంట్‌లు తప్ప, అన్యాయానికి గురైన వారికి న్యాయం అంతంత మాత్రంగానే అందుతుంది.

నా ఈ ఆలోచనధోరణి 'లా' కాలేజీలో చదువుకున్న మూడేళ్లు మా నాన్నకి వివరించాను. ఇంటికి వచ్చిన బంధువులతో నాన్నకు చెప్పించాను.

* * *

నేను ప్లీడర్ ప్రాక్టీస్ మొదలు పెట్టిన నాలుగు నెలల తరువాత ఒక రోజున హఠాత్తుగా మా నాన్న అన్నాడు.

''నీకు ఈ వృత్తి మీద ఇష్టం లేకపోతే మానేయ్! నీకు ఏ ఫీల్డు ఇష్టం?''

మా నాన్న వైపు అనుమానంగా చూసాను.

''నువ్వు ఎప్పుడూ నన్ను ఇలా అడగలేదు. ఏమిటి సంగతి? ఎందుకలా అడిగావు?'' కుతూహలంగా అడిగాను.

''ప్రత్యేకంగా ఏమీ కారణం లేదు. ఇష్టం లేని కాపురం ఎన్ని రోజుల సాగుతుంది. అందుకే! ఇంతకీ నీకే వృత్తి ఇష్టం?''

''నాకు ఫలానా వృత్తి ఇష్టమని ఏమీ లేదు నాన్నా! ఇంతకాలం ఈ ఊళ్లో పుట్టి, పెరిగి ఇంకా ఏమీ మార్పులేకుండా ఇదే ఇల్లు, ఇదే ఊళ్లో జీవితాంతం ఉంచే ప్లీడర్ ప్రాక్టీస్ కంటే దూరంగా వెళ్లి ఏదైనా మంచి ఉద్యోగం చేయటం బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఎలాగూ బియల్ చేసాను కాబట్టి ఎమ్మెల్ కూడా చేసేస్తే బాగుంటుందని అనిపిస్తోంది'' సంతోషంగా అన్నాను.

నాన్న ఏదో చెప్పబోతుంటే నేనే అడ్డుపడి అన్నాను.

''దీనివల్ల నాకు నాలుగు ఊళ్లు చూసే అవకాశమే కాకుండా అక్కడ కోర్టుల పనితీరు కూడా గమనించే అవకాశం కూడా దొరుకుతుంది. ఎప్పుడు కష్టమనిపిస్తే అప్పుడు మన ఊరు వచ్చి ఇందులో నీకు సాయంగా ఉంటాను.''

''బాబూ! నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకో'' అమ్మ గొణిగింది గాని అభ్యంతరం చెప్పలేదు.

పి.జి. కాలేజీలో చేరాను. ఎంతోమంది మిత్రులయ్యారు. లైబ్రరీకి వెళ్లి ఒక్కో సబ్జెక్టు మీద వివిధ రైటర్స్ పుస్తకాలు పరిశీలించాను. అక్కడి లైబ్రేరియన్ నన్ను ప్రేమగా పలకరించి ''ఎంతో మంది పాసవుదామని చదువుతారు. కాని నీలో ఆరాటం, జిజ్ఞాస ఉన్నాయి. నాకు



## లక్‌లేని తులిప్

రాజశేఖర్ తీసిన విలన్ సినిమా గుర్తుందా? అందులో ఒక హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మాయి పేరు తులిప్ జోషి. సంజనా అనే పేరుతో 'మేరియార్‌కి షాదీహై' సినిమాలో నటించింది. యాష్‌చోప్రా సినిమాలో నటించినా తులిప్ జాతకం మారలేదు.

మాతృభూమి అనే ప్రయోగాత్మక సినిమాలో కూడా తులిప్ నటించింది. ఒక పల్లెటూరి అమ్మాయి పాత్రలో లీనమై మేకప్ కూడా లేకుండా యాక్ట్ చేసింది. ఆ సినిమా కూడా అంతంత మాత్రంగానే ఆడింది. రెచ్చిపోయి నటించిన సినిమాల్లో గుర్తింపు రాలేదు. మేకప్ లేకుండా నటిస్తే అవార్డూ రాలేదు. ఒకోసారి టైమ్ కలిసి రాదు అంతే. నెక్స్‌టైం బెటర్ లక్ తులిప్.

చాలా సంతోషంగా ఉంది'' అని ప్రేమగా భుజం మీద చేయివేసాడు.

ఎమ్మెల్ పూర్తయిన తరువాత నాగపూర్‌లోని ఒక ప్రైవేటు లా కాలేజీలో ఆరునెలలు లెక్చరర్‌గా చేసాను. ఆ తరువాత పూరి వెళ్లాను. ఝాన్సి వెళ్లాను. కాని వారందరూ నా జీతం అయిదువేలని చెప్పి సగమే ఇచ్చేవారు. పైగా హార్డ్‌వర్క్ చేయవలసివస్తోంది. సదుపాయాలు లేవు.

ఇలా మూడేళ్లు గడిచిపోయాయి.

ఎందుకో జీవితం భారంగాను, ఏదో వెలితిగాను అనిపించింది. ఒక సారి ఒక వృద్ధుడితో నా పరిస్థితి చెప్పినప్పుడు ఇలా అన్నాడు.

''సాంప్రదాయబద్ధమైన కుటుంబం నుంచి ఇలా దూరంగా వచ్చి ఒంటరిగా ఉండడం చాలా కష్టం. దీని వలన నువ్వు చాలా సదుపాయాలు కోల్పోతావు. ముఖ్యంగా సాతంత్ర్యం లేకుండా పోతుంది. నువ్వు ఒంటరిగా ఉండటం మంచిది కాదు. పెళ్లి చేసుకో లేదా ఇంటికి వెళ్లిపో. మనిషి జీవితంలో సాంప్రదాయం కుటుంబ వ్యవస్థలు బలంగా దిగబడి వున్నాయి.

ఆ వృద్ధుడిని తెలివితక్కువ వాడిగా జమకట్టి అతని ముందే సిగరెట్ వెలిగించి వెళ్లి పోయాను.

బోరుకొట్టినప్పుడల్లా మరొక ఊరికి పోయి కొత్త ఉద్యోగంలో చేరుతున్నాను. ఇలా ఎన్నో ఊళ్లు తిరిగాను, భాషలు నేర్చుకున్నాను, పరిచయాలు, స్నేహాలు పెంచుకున్నాను. పండిత పుత్ర పరమశుంఠ అవటం కొన్ని చోట్ల గమనించాను. అలాగే అనర్హులు అభివృద్ధిలోకి రావటం గమనించాను.

మరి వీళ్లలో చాలా మందికి కుటుంబాలు, సాంప్రదాయలు లేవు. సరైన పని, ఇల్లు ఆస్తి లేని వాళ్లు తిరుగుతూ అదృష్టం బాగుండి పైకి రావటం జరుగుతుందా?

నేను దేశసంచారం కొనసాగించాను.

అయిదారు సంవత్సరాలు గడిపాను. చాలా జ్ఞానం సంపాదించాను గాని, ధనం సంపాదించలేకపోయాను.

ఆనాడు వృద్ధుడు చెప్పినట్లు స్వతంత్రం చాలా వరకు కోల్పోయాను.

ఎన్ని ఊళ్లు తిరిగినా, ఎంతకాలం దేశ సంచారం చేసినా 'నాది' అనేది ఏమిటో తెలియకుండా ఉంది. నేను గమ్యం తెలుసుకోలేకపోయాను, చేరలేకపోయాను.

చివరికి చిరునామా అర్థం కాని ఉత్తరంలా తిరిగి తిరిగి ఇంటికి చేరాను శాశ్వతంగా.

నాన్న మామూలుగానే ఉన్నాడు. ఈ ఆరేళ్లలో నేను ఇంటికి రావటం ఇది నాలుగోసారి. అమ్మ కళ తప్పి, బి.పి. పెరిగి బాధపడుతోంది. చూపు మందగించింది.

''బాబూ! వచ్చేసావా!'' ప్రేమగా నా చేతులు పట్టుకుని అంది.

''ఊ!'' అన్నాను తల వంచి.

''ఇన్ని ఊళ్లు తిరిగి, ఇన్ని ఉద్యోగాలు చేసి చివరకి ఏమి సాధించావు? డబ్బా, జ్ఞానమా, కీర్తా?''

నేనేమీ మాట్లాడలేకపోయాను.

''నువ్వు ఒకటి తెలుసుకుని వుంటావు. స్థిరత్వం లేకుండా దేశం తిరగటం వలన లాభం లేదని గ్రహించి ఉంటావు. అవునా?''

''---- ----''

''మీ నాన్నగారు చెప్పిందే చివరకు నువ్వూ నేర్చుకున్నావు. స్థిరంగా ఒక చోట ఉండి ఎక్కడికైనా వెళ్లిరావటం వేరు, స్థిరంగా ఒకచోట లేకుండా అంతా తిరగాలనుకోవటం వేరు. ఇందులో రెండోది చాలా దుర్భరంగా ఉంటుంది.''

మా దగ్గరకు నాన్న వచ్చి నిలుచున్నాడు.

నేను నాన్న చేతులు పట్టుకుని తలవంచుకుని మౌనంగా నిలబడ్డాను.

నాన్న గద్గద స్వరంతో అన్నాడు.

''అటు తిరిగి, ఇటు తిరిగి నువ్వు ఇంటికి వస్తావని మాకు తెలుసు. అందుకే నువ్వు మధ్యలో రెండుమూడు సార్లు వచ్చినప్పుడు ఉండమని అనలేదు.''

మరునాడు నేను కూడా నల్లకోటు వేసుకుని స్కూటర్ మీద కోర్టుకు బయలుదేరాను.



## వ్యాయామం చేసేటప్పుడు ఏసి వుండకూడదా?

*జబ్బలు పెంచడానికో లేదా శరీరంలోని అదనపు కొవ్వు కరిగి స్లిమ్‌గా తయారు కావడానికో చాలామంది జిమ్‌కి వెళ్తుంటారు. 'ఇచ్చట ఏసి సౌకర్యంతోబాటు అత్యాధునిక వసతులు గలవు' అన్న బోర్డు చూసి మరీ మాంచి జిమ్ సెంటర్‌కు వెళ్తుంటారు. తీరా లోపలకు వెళ్తే అక్కడ ఎప్పుడు చూసినా ఏసి ఆఫ్ చేసే వుంటుంది. ఇదేమని అడిగితే 'బాగా చెమటలు పడితేనే కదా సార్, కొవ్వు కరిగేది, సారీ, కండపట్టేది, అందుకనే మేము ఏసి ఆఫ్ చేశాం' అంటారు. నిజమే కాబోలు అనుకుంటాం మనం. అది ఏమాత్రం నిజం కాదు. వాళ్ల కరెంటు బిల్లు పొదుపు చేసుకోవడానికి చెప్పే కబుర్లే అవన్నీ. చాలామందికి నీటితో తడిపినట్లు ఒంటినిండా చెమటలు కారేదాకా వ్యాయామం చేస్తేకానీ తృప్తిగా వుండదు.*

*వాస్తవానికి చెమటలు కారటానికీ, కొవ్వు కరగటానికీ సంబంధం ఏమీలేదు. చెమట అనేది శరీర ఉష్ణోగ్రతను సమస్థితిలో వుంచటానికి చర్మం వుపయోగించే టెక్నిక్కు. అందుకే వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరచేందుకు చర్మం చెమటను ఎక్కువగా విడుదల చేస్తుంది. అందుకు చక్కటి ఉదాహరణ పేదవాడి ఫ్రిజ్. అదేనండీ మట్టికుండ. దానిలో వుండే సన్నని రంధ్రాల వల్లనే బయట వాతావరణం ఎంత వేడిగా వుంటే కుండలో నీరు అంత చల్లబడతాయి.*

*అధికంగా చెమట పడితే కొవ్వు కరగటం మాట ఎలా వున్నా, ఒంట్లోవున్న ఖనిజలవణాలు, నీరు వృథాగా పోతాయి. ఇది ఎక్కువగా జరిగితే మాత్రం డీహైడ్రేషన్ అంటే నీరసం రావడం ఖాయం. అందుకే ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలి.*